ఆ.... మానస వీణ మధుగీతం... మన సంసారం సంగీతం...

సాగరమధనం అమృత మధురం సంగమ సరిగమ స్వర పారిజాతం...

మానస వీణ మధుగీతం... మన సంసారం సంగీతం... సంసారం.. సంగీతం...

ఏ రాగమో ఏమో మన అనురాగం వలపు వసంతాల హృదయ సరాగం... ||2||

ఎదలోయలలో నిదురించిన నా కోరిక పాడే కోయిల గీతం...

శతవసంతాల దశ దిశాంతాల సుమ సుగంధాల భ్రమర నాదాల కుసుమించు నీ అందమే...

మెరిసింది అరవిందమై కురిసింది మకరందమే...

|| మానస వీణ ||

జాబిలి కన్నా.. నా చెలి మిన్న పులకింతలకే పూచిన పొన్న...

కానుకలేమి నేనివ్వగలను కన్నుల కాటుక నేనవ్వగలను...

పాల కడలిలా వెన్నెల పొంగింది పూల పడవలా నా తనువూగింది...

ఏ మల్లెల తీరాల నిను చేరగలను మనసున మమతై కడ చేరగలను...

|| మానస వీణ ||

కురిసేదాక అనుకోలేదు శ్రావణ మేఘమని తడిసేదాక అనుకోలేదు తీరని దాహమని...

కలిసేదాక అనుకోలేదు తీయని స్నేహమని పెదవి నేనుగా పదము నీవుగా ఎదలు పాడని...

|| మానస వీణ||

www.telugulyrics.org



Contributed By: RAVI KUMAR KOTA